క్లుప్తంగా

డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం

తిమ్మాజిపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లికి మొదటి సారిగా వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. విద్యుత్ సీఎండీ ఫరుఖ్‌అలీ, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, కలెక్టర్ బడావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, విద్యుత్ శాఖ అధికారులు సీఈ బాలస్వామి, డీఈ శ్రీధర్‌శెట్టి, ఏడీ మాధవి, ఏఈ ప్రవీణ్‌లు ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వెంకట్రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌బహదూర్, తిరుపతయ్య, కృష్ణయ్య, లక్ష్మణ్‌గౌడ్, రాములు, జంగిరెడ్డి, జంగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్కశ్రీనుకు నివాళి

చారకొండ: మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు, కళాకారుడు ఎల్క శ్రీను(50) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కమ్యూనిస్టు నాయకులు, మండలంలోని ఆయా పార్టీల నాయకులు ఆదివారం ఎల్క శ్రీను పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు చింత అంజనేయులు, చారకొండ మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, కమ్యూనిస్టు నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య యాదవ్, గ్రామంలో నాయకులు తదితరులు ఉన్నారు.

ఫొటోగ్రాఫర్‌కు గోల్డ్ మెడల్

పెద్దకొత్తపల్లి: ఒడిశా రాష్ట్రంలో ఈ నెల 5, 6 తేదీలలో హుస్సేన్‌ఖాన్ ఫొటోగ్రఫీ ఆధ్వర్యంలో 7వ జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన ఎస్ఎల్ ఫొటో స్టూడియో నిర్వాహకుడు లింగం జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించాడు. గోల్డ్ మెడల్‌ను అందుకున్న లింగంను ఫొటోగ్రాఫర్లు శ్రీమిత్ర రాజు, మద్దిలేటి నరసింహ, శంకర్, శీను, మల్లేష్‌లు అభినందించారు.

అన్నదమ్ముల ఆత్మీయ సమ్మేళనం

చారకొండ: మండలంలోని సిర్సనగండ్ల గ్రామానికి చెందిన నారాయణ్ కుటుంబానికి చెందిన 46 మంది అన్నదమ్ములు ఆదివారం మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రా స్వామి దేవాలయం ఆవరణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన సోదరులు కలుసుకొని ఆనందంగా గడిపారు.

చెంచులకు దుప్పట్లు పంపిణీ

అమ్రాబాద్: పదర మండలంలోని చిట్లంకుంట, ఉడిమిళ్ల, పల్లెరూట్‌పెంట, పెట్రాల్‌చేను పెంటలలో సీబీఎం ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం చెంచులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్ డాక్టర్ అనురాధ దుప్పట్లను సమకూర్చారు. మాజీ సర్పంచ్ మునిలాల్, మహేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ముందస్తు అరెస్టు

తాడూరు: కల్వకుర్తి నంద్యాల జాతీయ రహదారి 167కే తాడూరు బైపాస్ సంబంధించిన భూముల రైతులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కార్యక్రమాన్ని అడ్డుకుంటారనే సమాచారం మేరకు ఆదివారం ముందస్తుగా రైతులను పోలీసుల అరెస్ట్ చేశారు. అనంతరం స్టేషన్‌కు తరలించారు.

క్రీడలతో ఆత్మస్థైర్యం



నాగర్‌కర్నూల్‌రూరల్: క్రీడలతో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని దేశిటిక్యాలలో ఆదివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అచ్యుతారెడ్డి, పెద్దలు శేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, భుపాల్ రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ మధు, నాయకులు అశోక్, ఆంజనేయుల, రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

15న తైబజార్ వేలం

అచ్చంపేట రూరల్: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన రంగాపూర్ నిరంజన్ షావలి దర్గా వద్ద తైబజార్, టెంకాయలు అమ్ముటకు ఈ నెల 15న బుధవారం అచ్చంపేట తహసీల్దార్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తునట్లు వక్ఫ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండీ ఆసీఫ్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నిమిషాలకు వేలం నిర్వహిస్తునట్లు డిపాజిట్‌ను చెల్లించిన వారు వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో..



పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరంలో



కల్వకుర్తిలో..

స్వామి వివేకానంద జీవితం ఆదర్శం

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతిని ఆదివారం నిర్వహించారు. తిమ్మాజిపేటలో వివేకానందుడి విగ్రహానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిలు పూలమాల వేసి నివాళులర్పించారు. వివేకానంద జీవితం అందరికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. వెల్దండ మండలంలోని కుప్పగండ్లలో వివేకానంద విగ్రహాన్ని ఆచారి ఆవిష్కరించారు. పలు గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు, సంఘాలు ఆధ్వర్యంలో యువజన దినోత్సవం నిర్వహించారు. యువకులక క్రీడా పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు అందజేశారు.



కొల్లాపూర్‌లో..



తిమ్మాజిపేటలో వివేకానందుడికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి



మన్ననూర్‌లో..



ఉప్పునుంతలలో..



వెల్దండ మండలం కుప్పగండ్లలో..



మాచినేనిపల్లిలో..

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వెల్దండ: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గుండాలలో సీసీరోడ్లు, అండర్ డ్రైయినేజీ నిర్మాణాలకు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సభ్యులు బాలాజీసింగ్, ఆలయ చైర్మన్ సందీప్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడు, నాయకులు భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్, పర్వత్‌రెడ్డి, కృష్ణముదిరాజ్, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఏపీఓ ఈశ్వర్‌జీ, ఏఈ తిరుపతినాయక్, ఈఓ ప్రసాద్, నాయకులు, తదితరులు ఉన్నారు.



గుండాలల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999–2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరికొకరు కుటుంబ క్షేమ సమాచారాలు తెలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. అప్పటి గురువులు కాశన్న, విశ్వనాథం, దామోదర్ రెడ్డి, ఇస్రతాబేగంలను సన్మానించారు. ప్రసన్న, నర్మద, స్వప్న, అల్లాజీ, లింగారెడ్డి, శేఖర్‌గౌడ్, విజేందర్‌రెడ్డి, ముజీబ్, ఖాజా, సైదులు, యాదయ్య, రామస్వామిగౌడ్, మధుసూదన్‌రెడ్డి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వెల్దండ: మండల కేంద్రంలోని చెన్నారెడ్డి గార్డెన్‌లో ఆదివారం రెడ్డి సేవా సమితి క్యాలెండర్‌ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెడ్డిసేవా సమితి నాయకులు శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి, ఆయా మండలాల రెడ్డి సేవా సమితి నాయకులు తదితరులు ఉన్నారు.

16 నుంచి రైతుభరోసా బృందాల సర్వే

ఉప్పునుంతల: మండలంలోని గ్రామాల్లో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు రైతు భరోసా పథకం అమలుకు గ్రామసభలు నిర్వహించి పంటల సాగుకు యోగ్యతలేని భూములను గుర్తించనునట్లు ఏఓ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు బృందాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 26 నుంచి రైతుభరోసా పథకం అమలు కానున్నట్లు ఏఓ తెలిపారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



కందనూలు/కల్వకుర్తి రూరల్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక వెలమ సంఘం కార్యాలయంలో ఆదివారం సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్, క్విజ్ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. సరభి రంగారావు జ్ఞాపకార్థం పోటీలను ఏర్పాటు చేశారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కల్వకుర్తి ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యానగర్ చౌరస్తా, సీపీఎం కార్యాలయం ఎదుట ముగ్గుల పోటీలు నిర్వహించారు.

దివ్యాంగులకు ప్రోస్థటిక్ హ్యాండ్ పంపిణీ

కొల్లాపూర్: నియోజకవర్గంలోని పలువురు దివ్యాంగులకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్‌లోని మహెబూబ్ కళాశాలలో రోటరీ క్లబ్ నిర్వాహకులు ప్రోస్థటిక్ హ్యాండ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ మాట్లాడుతూ ప్రమాదాల్లో చేతులు కోల్పోయిన దివ్యాంగులకు బ్యాటరీతో పనిచేసే ప్రోస్థటిక్ హ్యాండ్స్ అందజేసినట్లు తెలిపారు.

సైన్స్ ఉపాధ్యాయుడికి జాతీయ అవార్డు

తెలకపల్లి: మండలంలోని చిన్నముద్దునూరు ప్రాథమికోన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు టి రాజశేఖర్ రావు జాతీయ ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. మధ్యప్రదేశ్ బృహాన్‌పూర్ మైక్రోవిజన్ అకాడమీ ఆనంద్ విహార్ ఆడిటోరియంలో అవార్డును అందుకున్నారు. అవార్డు గ్రహీతను డీఈఓ రమేష్ కుమార్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డిలు అభినందించారు. ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు బండలాగుడు పోటీలు

తాడూరు: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించే అంతర్రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు మల్లయ్య, మల్లేష్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్



అచ్చంపేట రూరల్: భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల నియామకంలో భాగంగా పట్టణ నూతన అధ్యక్షుడిగా అచ్చంపేటకు చెందిన గండు శ్రీనివాస్‌గౌడ్‌ను నియమించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఆదివారం అచ్చంపేటలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అలాగే జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా రాంచంద్రయ్యను నియమించారు. తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగ్యా నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మండికారి బాలాజీ, నాయకులు రాములు, జగదీష్‌గౌడ్, రవీందర్, తేజస్విని, మహేశ్వరి, పత్యానాయక్, రేణయ్య, చందులాల్‌చౌహాన్, శివచంద్ర పాల్గొన్నారు.

ఏకలవ్యుడి విగ్రహం ఆవిష్కరణ

తెలకపల్లి: ఏకలవ్యుడి జీవితం ఆదర్శమని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల కాంప్లెక్స్ కార్యాలయం ఎదుట ఆదివాసి ఏకలవ్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి, ఎరుకలి కులస్తుల ఆరాధ్యదైవం ఏకలవ్యుడి అని కొనియాడారు. ఎరుకల సామాజిక వర్గానికి చేసిన సేవలను గుర్తించారు. కార్యక్రమంలో ఎరుకలి సంఘం నాయకులు రాజు, నాగరాజు, సదానందం, కృష్ణయ్య, రాములు, రవికుమార్, నరసింహ, బాలస్వామి, శివుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నాగర్‌కర్నూల్ మండల ఎమ్మార్పీఎస్ మండల కమిటీని మండల ఇన్‌చార్జ్ నాగన్న, యాకుబ్, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ గూట విజయ్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా ఎన్ భాస్కర్, ఉపాధ్యక్షుడిగా జగన్, రామ కృష్ణ, మల్లేష్, అధికార ప్రతినిధిగా నాగరాజు, కార్యదర్శులుగా ఎన్ కృష్ణ, కే బాల స్వామి, శ్రీకాంత్, రవి, దాసరి వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా కుప్పె నాగరాజు, సభ్యులుగా కొంతమందిని ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా గూట విజయ మాట్లాడుతూ ఈ నెల 30న మందకృష్ణ మాదిగ పట్టణానికి వస్తున్నారని, సన్నాహక సభలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగాధర్, నిరంజన్ శేఖర్, పరశురాములు పాల్గొన్నారు.

మహిళలు రాణించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: సమాజ అభివృద్ధిలో మహిళలు రాణించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు. ఆదివారం పట్టణంలోని 23వ వార్డులో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. రమాదేవి, సరళ, కాలనీవాసులు పాల్గొన్నారు.

జాతీయ పురస్కారం అందుకున్న మాస్టర్ క్రాంతి

తెలకపల్లి: ఈ నెల 11న హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో తెలుగు వెలుగు సాహిత్యవేదిక విరాట్ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. కోలాటం, జానపద నృత్యంలో మండల కేంద్రానికి చెందిన మాస్టర్ డీజే క్రాంతి ప్రతిభ కనబర్చి తెలుగు వెలుగు మహనంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. అదేవిధంగా సాహితీ వేదిక స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్, మహనంది జాతీయ అవార్డును అందుకున్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ

కొల్లాపూర్: ఆర్యవైశ్య సంఘం(ఆవోపా) ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆకుతోట సుదర్శన్‌శెట్టి, శేషయ్య, ప్రేమ్‌కుమార్, అర్థంరవి, చందనం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

వంగూరు: మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన యువకుడు రవితేజ (24) హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం రవితేజ కల్వకుర్తిలోని ఒక పెట్రోల్‌బంకులో పనిచేసేవాడు. ఇటీవల బంక్ యజమానితో వచ్చిన ఆర్థిక సమస్యలతో ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

కల్వకుర్తి రూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం కల్వకుర్తిలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో యువకులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ శాఖ, ఆజాద్ చంద్రశేఖర్ శాఖ, శివాజీ శాఖ, హనుమాన్ శాఖ యువకులకు పోటీలు ఏర్పాటు చేశారు. సూర్యనారాయణమూర్తి, నాగర్‌కర్నూల్ కార్యవాహ ఆంజనేయులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న యువకులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

కల్వకుర్తి రూరల్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుదామని బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కౌన్సిల్ సభ్యుడు వివేకానంద, మండల శాఖ అధ్యక్షుడు నరేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బాబీదేవ్‌లను ఆయన సత్కరించారు. అనంతరం స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, రవి గౌడ్, శేఖర్ రెడ్డి, కిష్టారెడ్డి, రామ్ భూపాల్ రెడ్డి, బండేల రామచంద్రారెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతాం



పెంట్లవెల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగడుతామని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మూలే భరత్‌చంద్ర అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం పనిచేస్తామన్నారు.

మండల కమిటీ ఎన్నిక

మండల అధ్యక్షురారాలిగా గోప్లాపూర్ గ్రామానికి చెందిన శ్యామలను, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మండల ప్రతినిధిగా పెంట్లవెల్లికి చెందిన మూలె వెంకటేష్‌ను నియమిస్తూ జిల్లా పార్టీ ఉత్తర్వులు జారీ చేసిందని బీజేవైఎం అధ్యక్షులు మూలె భరత్‌చంద్ర తెలిపారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ప్రసాద్, ఖలీల్, వెంకటస్వామి, దామోదరరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అమ్రాబాద్: ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని మొల్కమామిడిలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ఉద్యోగులు ముందు కురావడం శుభపరిణామమన్నారు. రూ.18 లక్షలతో బస్‌షెల్టర్ నిర్మాణం, ఆర్చి, పాఠశాల ప్రహరీ నిర్మాణం పనులు మొదలు పెట్టడం సంతోషకరమన్నారు. గ్రామస్తులు, ఉద్యోగులు అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. సీబీఎం ట్రస్టు చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, వీడీసీ కమిటీ అధ్యక్షుడు జనార్దన్, డీఈ బాలస్వామి, రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం, వాకింగ్, యోగాను అలవాటుగా చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కోరారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట రాజీవ్–ఎన్టీఆర్ స్టేడియంలో వాకింగ్ (నడక) పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వాకర్స్‌ను సన్మానించి బహుమతులు అందజేశారు. భగీరనాథ్, రమేష్, కోశాధికారి నాగేశ్వర్‌రావు, చందు నాయక్, నర్సోజి, రాఘవులు, బషీర్, రూప్ల, సాయిరాం, రాందాస్, బాలరాజ్, ఖదీర్, లక్ష్మణ్, శ్రీకాంత్, శివరామకృష్ణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మైనేని వెంకటరత్నంకు నివాళి



కల్వకుర్తి రూరల్: పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవనంలో ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకుడు మైనేని వెంకటరత్నం వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకుల మైనేని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర రోడ్డు ఆఫ్ డైరెక్టర్ ఏ చిన్నయ్య, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మల్లయ్య, మండల అధ్యక్షుడు నెహ్రూ ప్రసాద్, బాల్‌రాజ్, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, వెంకటయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఈదమ్మ ఉత్సవాలు

వెల్దండ: మండలంలోని చెర్కూర్‌లో ఈ నెల 14వ తేదీ నుంచి 16 వరకు ఈదమ్మ మాదాంత ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా ఉత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఈనెల 14న బండిశిడే, 15న బోనాలు, 16 బండ్ల బోనాలు, వాహనాలు, సవారమ్మ బోనాలు నిర్వహిస్తునట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

తిమ్మాజిపేట: మండల కేంద్రం తిమ్మాజిపేట 3వ అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న జోగు పద్మ మృతి చెందడంతో ఆదివారం పలువురు అంగన్‌వాడీ టీచర్లు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బాలమణి రూ.20వేలను బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు.